# డౌరీ హౌమచ్?

మెడికో శ్యామ్



బాబూరావు ఆలో చిస్తూ, ఏదో సిరి వెలి గించాడు.

అతను బీచిలో ఒక మూల ఒంటరిగా కూర్చు న్నాడు.

సన్నటి చీకట్లు చిక్కబడుతున్నాయ్.

పల్లబడుతున్న చీకట్లో ఎర్రగా వెలిగి పోతూంది అతని నోట్లో సిగరెట్.

ఏదో సిరి ఆరకుండా వెలుగుతున్న సిగరెట్‌లా అతని ఆలోచనలా భగభగ మండుతున్నాయ్.

అతని ఆలోచనలు అతన్ని వదిలి వెళ్ళిపోయిన రాధారాణిని వదలకుండా తిరుగుతున్నాయ్ మళ్ళ.

రాధారాణి సున్నితంగా కనబడుతుంది.

సుతారంగా మాట్లాడుతుంది.

కళ్ళు చక్రాల్లా తిప్పుతుంది,

హావ భావాలన్నా, మాట్లాడేటప్పుడు పదాలనీ, నొక్కి పట్టి ప్రకటిస్తుంది.

రాధారాణి మాటలు వినడం 'సెహనాయి' వినడం లాటిది.

ఎక్కడా సంభాషణ తెగదు. ఆగదు.

అంత సున్నిత సుకుమార సుందరాంగితో ఆ విషయం ఎలా కదపడం?

అదీ అతని సమస్య.

సుమారు సంవత్సరన్నర క్రితం అతనికి రాధా రాణితో పరిచయం అయింది.

ఆ వేళ ఆ అమ్మాయిని చూడగానే ఆ అమ్మాయిని చీరలో చూస్తే బాగుణ్ణు అనుకున్నాడు బాబూరావు.

బాబూరావు కోరిక వెంటనే తీరలేదు.

దానికి కారణం—రాధారాణికి చీర కట్టుకోవడం పట్ల గౌరవముంటే ఉంది కాని అలవాటు లేదు.

ఆ అమ్మాయి బెల్స్ వేస్తుంది.

గాజుల సైజు రింగులు పెడుతుంది.

పంజాబీ డ్రెస్సు తొడుగుతుంది.

ఇలా బాబూరావుకి పేర్లు తెలీని చాలా డ్రెస్సులు తొడుగుతుంది.

అరుదుగా పరికిణీ మీద వోణీకూడా వేస్తుంది. కాని చీరలు కట్టదు.

అందుచేత బాబూరావు కోరిక తీరలేదు వెంటనే.

కాని రాను రాను రాధారాణికి చీరలు కట్టడం మీద మోజు పెరగడం వలన బాబూరావు కోరిక ఆటోమేటిగ్గా తీరిపోయింది.

ఆమెకి చీరలు కట్టాలనే మోజు లాగే వాళ్ళ పరిచయంకూడా పెరిగిపోయింది.

'క్వాలిటీ'లో ఒంటరిగా కూర్చుని సముద్రం మీంచి సంగీతాల్ని విన్నారు.

సినిమాలు చూశారు బాక్స్ టిక్కెట్లలో.

యారాడ కొండెక్కారు.

లైట్‌హౌస్ వీక్షించారు.

జువలాజికల్ పార్కు దర్శించారు.

ఇక్కడ చూడడానికేమీ లేదని విసుక్కున్నారు.

వీళ్ళకి విహార సౌకర్యాలు కలిగించినవి వీళ్ళ హాస్టెల్సు పెద్దల దృష్టిలో.

మబ్బుగా మేఘాలు ముసిరిన ఉదయాల్లా, చిక్కగా చలి గాలి వీచే సాయం సంధ్యలా వెచ్చటి కబుర్లలో గడిపారు.

వాళ్ళ కబుర్లలో సినిమాలూ, పుస్తకాలూ ఎగిరి పోయి మిగతా అమ్మాయిలూ, అబ్బాయిలూ వచ్చేయ డం మొదలు పెట్టారు.

బాబూరావు కబుర్లు చాలా బాగా చెబుతాడు రాధారాణి దృష్టిలో.

బాబూరావు కొట్టే 'గన్'కూడా సరదాగా ఉంటుం దని ఆమె అభిప్రాయం.

బాబూరావు చాలా విషయాల్ని డ్రమెటిగ్గా చెబుతాడు.

సాధారణంగా అతను చురుకైన వాడు కాబట్టి మిగతా వాళ్ళని డామినేట్ చేస్తుంటాడు. అబ్బాయిల్ని ఫూల్స్ చేస్తుంటాడు. అమ్మాయిల్ని అవసరమై నప్పుడల్లా కూల్ చెయ్యగలడు.

అతని కబుర్లలో ఈ విషయాలు పుష్కలంగా ఉంటాయి. ఆఫ్‌కోర్స్ రాధారాణితో ఆఖరి విషయం ఉండదనుకోండి.

రాధారాణికికూడా అతని డాషింగ్ నేచర్ తెలుసు.

అతని చురుకుదనం, తెలివితేటలూ పక్కైరాలు తెలుసు. అతను చాలాసార్లు చెప్పాడు. ఆమె వింది.

అతనేం చెబుతాడో ఆమెకి ముందుగానే తెలుస్తుంది.

అయినా సుళ్ళీ మళ్ళీ వింటుంది.

అక్కడే ఏదో గ్లామరుంది.

ఆమె ఎప్పుడూ వినే బొమ్మ కాదు.

ఆమెకి నూటాల్లడ్డమే ఇష్టం.

ముఖ్యంగా ఆమె గెత్తర్పు బాబూరావుకి ఇష్టం. వంగి ముద్దుపెట్టుకుందా మనిపిస్తుంది.

కానిరాధారాణి సున్నితంగా తోసేస్తుందిదూరంగా.

బాబూరావుకి జూకాలంటే ఇష్టం.

రాధారాణి పిల్లి అవేస్తుందని పెట్టుకోమని అనడు.

ఒకసారి బాబూరావు ఒక అందమైన అమ్మాయి బొమ్మ చూపిస్తూ, 'చూడు ఎంత బాగుందో ఈ అమ్మాయి' అన్నాడు.

రాధారాణి లోతులేని సరస్సులా కనిపిస్తుంది.

'ఏంటో నీ కంతగా నచ్చింది ఆ అమ్మాయిలో' అంది.

'ముఖ్యంగా ఈ జూకాలు' అన్నాడు.

'హోస్, అంతేనా?' అంది.

'కుక్కపిల్లకి జూకాలు పెట్టినా అందంగా ఉంది అనేట్లున్నావ్' అంది.

బాబూరావుకి వళ్ళు మండింది.

ఆ బొమ్మలో అమ్మాయి నిజంగా అందంగా ఉంది.

'కుక్క పిల్లకి రింగులు పెట్టినా అంతే' అందా మనుకున్నాడు.

ఇంతలో మంచో అందమైన భంగిమలో ఆమె ముఖం కనబడగానే ఆ విషయం మరిచిపోయాడు.

తరవాత ఆ అమ్మాయి జూకాలు కూడా పెట్టుకోవడం ప్రారంభించింది.

దానికి కారణం—ఆమె ముఖానికి జూకాలు చాలా బాసున్నాయి అని చాలా మంది అనడమే.

ఏమయితేనేం, బాబూరావు మాత్రం తనవల్లనే, తను పజెస్టివ్‌గా చెప్పడం వల్లనే ఆమె జూకాలు పెట్టుకుంటుందనుకున్నాడు.

పదిహేనో సిగరెట్ వెలిగించాక బాగా పొద్దు పోయిందని గుర్తించాడు బాబూరావు.

లేచి రూమ్‌కి బయలుదేరాడు.

రూమ్‌లో లైటు ఆర్పేసి కిటికీ ముందర కూర్చుంటే దూరంగా చీకటి సముద్రం — మధ్య లోంచి వెలుగు ముక్కలలా కన్పిస్తాయి.

ఉండి ఉండి గాలి బలంగా ముఖాన్ని కొడుతుంది.

రాధారాణి విసిరి కొట్టిన మాటల్లా అలా వీచే గాలి తనికి ఎంతో ఇష్టం.

కాని ఈ విషయం ఎలా చెప్పడం?

రకీముని పుల్ల విరిచేస్తే!—

విసిరి కొట్టిన గాలిలా దుమ్ము దులిపితే!—

పెరిగిన ప్రతి పరిచయం పెరగడంతో ఆగదు.

పెరిగిన పరిచయానికి పరిణామం ఉంటుంది.

పరిణామం పరిణయం కావాలంటే—?

● ● ●

బాబూరావు వాళ్ళ బాబు—అదే వాళ్ళ నాన్న ఏ విషయాన్నీ తిన్నగా మాట్లాడడు.

ఆయన ఏ విషయాన్నైనా మొదలుపెట్టాడు అంటే ఆయన ఆ విషయం గురించి చెప్పబోవట్లే దని అనుభవం నేర్పిన పాఠం.

ఈ ప్రపంచంలో ఒంపుల్లో, సొంపుల్లో ఉండే అందం, గొప్పదనం ఆయన గుర్తించినంతగా ఎవరూ గుర్తించలేదు ఇంతవరకూ.

దారుల్లో కూడా అడ్డదారే మంచిదని ఆయన అభిప్రాయం. అడ్డదార్లో ఉండే థ్రిల్లు గురించి ఆయన ఎంతసేపయినా చెప్పగలడు.

చెప్పాలనుకుంటే ఆ విషయం ఆయన చెప్పడు.

బాబూరావు కొంచెం సూటిగా ఉండాలంటాడు.

సూటిగా ఉన్నట్టు కనబడా లంటాడు. సూటిగా ఉన్నట్టు కనబట్టం సూటిగా ఉండడం కంటే కష్టం అంటాడు.

కష్టమైన ప్రతి పనీ తన కిష్టమే అంటాడు!

కొంచెం సూటిగా పోయినట్లు కనిపించినా చాలా సూటిగా పోయినట్లు కనిపించవచ్చు అంటాడు.

అందుకే ఒ రోజు ఉదయాన్నే లేచి సూటిగా వాళ్ళ బాబు దగ్గరికి పోయాడు.

ఆయన 'ఏరా' అన్నాడు గంభీరంగా.

'మరేం' అని ప్రారంభించాడు బాబూరావు. అంతకంటే సూటిగా కష్టం.

తగులుకున్న తీగ ఒక చివరన అంటుకున్నట్టు నిప్పుసెగ తగిలినట్లు వచ్చాగా. . .ఉలిక్కిపడ్డాడు..

కొంపదీసి అమ్మాయిని కూడా ఈయన. . నిర్ణయం—?

ఆలస్యం— అమృతం—అన్నీ గిర్రున తిరిగి. . .

'నాన్నగారూ' అన్నాడు.

అన్నాడంటే సూటిగానే ప్రారంభించే ప్రయత్నంలో ఉన్నాడన్నమాట.


'ఊ' అన్నాడు బాబూరావు బాబు.

'నేను రాదారాణిని పెళ్ళి చేసుకుందామనుకుంటు న్నాను' అనేశాడు బాబూరావు గబ గబ కళ్ళు మూసుకుని.

'హు ఆ రాధారాణి ఎవరోయ్?' అన్నారు బాబూరావు వాళ్ళ బాబు.

కానీ అన్నట్లు చూశాడు. ఆ చూపులో నాగుని వాగుడేదో అన్న భావం ఉంది.

నువ్వు చేద్దామనుకున్నవి చేయించి నే నష్ట




'నెక్స్ట్ ఏం చేద్దామనుకుంటున్నావ్?' అన్నాడాయన.

ఆయన ఉద్దేశం నెక్స్ట్ నువ్వేం చేస్తున్నావో తెలుసా అని.

'చదువు. . .పీ. జీ. కోర్సు. . .' అని గొణగబోయాడు.

'అదికాదోయ్ చెవలాయ్' అన్నాడు ఆయన.

చెవలాయీ అని ఆయన పలకరించాడంటే ఆయనకు ప్రేమ పొంగిందని భావం.

'అదెప్పుడైనా చెయ్యవచ్చునోయ్' అన్నాడు.

'మరి?' అన్నారు బాబూరావు.

'పెళ్ళిపోయిన వయసు రాదోయ్ కుర్రవాడా!' పెళ్ళీ గిళ్ళీ వద్దా?' అన్నాడా.

అంటే అర్థం నీ పెళ్ళి చెయ్యబోతున్నానోయ్ అని.

వెతకబోయిన తీగ కాలికి తగులుకున్నట్లు ఫీలయ్యాడు బాబూరావు క్షణంసేపు.

తనేం కదపక్కరలేకుండానే విషయం కదిలించని ఆనందించబోయి—

పోతానా అన్న దృష్టి ఉంది.

కాని పెదవి కదపలేదు.

పలుకు పలకలేదు.

'రాధారాణి నా ఫ్రెండు. నేను ఆ అమ్మాయిని అని రికరెమ్మ ఇన్నున్నాడు బాబూరావు.

''అది ఇందాకే చెప్పేవులేవోయ్' అన్నాడు బాబూరావు వాళ్ళ బాబు. మిగతా వివరాలేమ్మ అన్న ధోరణిలో

సినిమాలంటే ఆయనకు కిట్టదు కాని, లేకపోతే సినిమాలో తండ్రిలా ఎగురును.

పైగా ఇది సినిమా కాదు కాబట్టి ఆయన ఎగరలేదు గానీ, చేతులు కాస్త పైకి ఎగిరాయి.

కళ్ళు కాస్త తీవ్రంగా ఉన్నాయి.

ఆయన చూపులో నీ మీద నే ఖర్చు పెట్టినదింత, నీ మీద నేనూహించిన దంత, అదీ ఇదీ అంతా నీ కోసమే అనే చిక్కు లెక్క లున్నా

( తిరువాయి..42..పేజీ )

# డౌరీ హౌ మచ్?

(39వ పేజీ తరువాయి)

కవీనం బాబూరావుకి అలా అనిపించింది.

మరో నిమిషానికి అది నిజమేనని తేలింది 'ఏవోయ్ ఆదర్శాలేవైనా పోతున్నావా?'' అన్న ఆయన ప్రశ్నతో.

* * * *

రాధారాణీ వాళ్ళ నాన్న ప్రొఫెసరు గాడు. కాని మతిలేని ప్రొఫెసర్‌లా మాట్లాడుతాడు. అది ఫాషనని ఆయన ఉద్దేశమో లేక ఆయనకి సరదావో లేక నిజమో మనకి తెలీదు. కానీ అవాటనీ నిజం కాదనీ అనుకోవచ్చు. ఒకే కారణం ఆయన వ్యవహార దక్షుడు.

చిన్నప్పుడు శుద్ధ సెంటిమెంటు సినిమాలు చూసి చెడిపోయాడేమో బహుశా.

దానికి మరో దాఖలా: అతడు కూతుర్ని 'ఏరా' అనీ, 'ఏరా రాస్కెల్' అనీ, 'బేటా' అనీ, 'మై బోయ్' అనీ పిలుస్తాడు.

రాధారాణి వాళ్ళ నాన్నని 'డాడీ' అని పిలుస్తుంది. మాట్లాడేటప్పుడు ముద్దులు విపరీతంగా కురుస్తుంది.

వాళ్ళ నాన్న మురిసిపోతుంటాడు.

ఆ రోజు ఉదయం రాధారాణి, 'డాడీ' అంది.

'ఏరా? మై బోయ్' అన్నాడు వాళ్ళ నాన్న ఏదో ఖరీదైన చుట్ట కాలుస్తూ.

'ఎందుకు డాడీ ఇలా చుట్ట కాలుస్తావ్?' అంది రాధారాణి.

నిజానికి శుద్ధ అప్రస్తుత ప్రసంగం.

కాని వాళ్ళ డాడీకి అదేం తట్టలేదు.

చుట్ట పొగ పీల్చే తన్మయత్వంలోనో, ముద్దులు భరించే ముద్దు మాటలవల్లో మరి — 'వ్హా వాట్ డూ యూ వాంట్ మై బోయ్?' అన్నాడు.

'ఏంటి డాడీ! ఏదో కావలిస్తేనేనా మీ దగ్గరికి వచ్చేది?'

'ఏరా బేటా! పరీక్షలైపోయేయా?' అన్నాడు.

'ఆదేంటి డాడీ! పరీక్షలైపోయి మూణ్ణెల్లయింది గా?'

'ఓ. ఓ. ఐ సీ! అవును గదూ. నిజమే. కాని పరీక్షలలో నీ భయం ముఖమే గుర్తురా నాకు.'

'అది సరేగాని డాడీ—' మళ్ళీ ప్రారంభించింది.

'ఏరా రాస్కెల్. రిజల్ట్సు రాలేదేంరా?'

రాస్కెల్ అన్నాడంటే ఆయనకి కూతురి మీద మమకారం పొంగి పొరలి పోతూందని భావం.

''ఆదేంటి డాడీ! రిజల్ట్సు కూడా వచ్చి నెల దాటింది. నేను ఫస్ట్‌క్లాస్‌లో పాసయ్యాను అని చెప్పాను గదూ.''

'అవునవును. మర్చిపోయానురా' అన్నాడు మళ్ళీ పొగ పీలుస్తూ.

రాధారాణి వూపిరి ఎగబీలుస్తూ ఉండిపోయింది

''ఏరా పికినిక్‌కి వెళ్తున్నావా మళ్ళీ. ఏం అలా నిలబడి పోయావు? తీస్కో ఈ నూరు. . .కాని ఈ వారం పికినిక్‌కి వద్దు.''

'ఏరా నూరు చాల్లేదా? పికినిక్‌కి వద్దన్నానని కోపమా? పోనీ మూ యాభై. . .''

'అదికాదు. డాడీ. . .' అనబోయింది రాధారాణి ఇంతలో టెలిఫోను మోగింది.

ఆయన ఫోను అందుకుని మాట్లాడాడు.

ఫోను పెట్టేసి, 'అన్నట్లు ఒరే రాస్కెల్ నీ కో సంగతి చెప్పడం మర్చిపోయానురా. ఈ టెలిఫోను మోగడంతోనే గుర్తొచ్చింది' అన్నాడు.

టెలిఫోనులో మాట్లాడిన విషయానికీ, ఇప్పుడు ఆయన చెప్పబోయే విషయానికీ సంబంధం ఉందని అనిపిస్తుంది. కాని అలాటి సంబంధం లేదు.

అందుకే ఆ 'ఇన్‌కొహెరెన్స్' కాకతాళీయమేనా అన్పిస్తుంది.

''మై బోయ్! నిన్ను చూడ్డానికో బోయ్ వస్తున్నాడోయ్. నీకు ఏ పద్ధతిలో పెళ్ళి చూపులు ఇష్టమో చెబితే అలా ఏర్పాటు చేస్తాను... సింప్లీ ఒ పార్టీలాటదేదో ఏర్పాటు చేయడం బెటర్ అని నా ఉద్దేశ్యం—వాట్ డూ యూ సే...'

'నాన్నా' అంది రాధారాణి గాభరాగా... నాజూకుగా 'డేడీ' ని మర్చిపోయి.

''వ్హాట్?' అన్నట్టు చూశాడు ఆరిపోయిన చుట్టని వెలిగిస్తూ.

'నేను బాబూరావుని....' అని ఆగిపోయింది.

విసురుగా అగ్గిపుల్లని విసిరికొట్టి ఆష్‌ట్రేలో వేయడం మర్చిపోయి 'వాడెవడు?' అనేశాడు.

'నాన్నా' అనబోయి 'డాడీ' అని దిద్దుకుంది రాధారాణి.

'వెల్ మై బోయ్... హూ ఈజ్ హి...' అన్నాడు వీలయినంత మృదువుగా చుట్టని పళ్ళతో పట్టుకుని.

'బాబూరావుని నేను... ఐ లైక్ హిమ్' గొణిగింది రాధారాణి.

'ఇందాకే చెప్పావు' అన్నాడాయన పళ్ళతో చుట్టని కొరుకుతూ.

ఏమని చెప్పాలో అర్థం కాలేదు రాధారాణికి.

మళ్ళీ ఆయన సిగరెట్టు ఇచ్చాడు ''హూ ఈజ్ హి'' అని బాబూరావు వివరాలు ఏవో కొన్ని చెప్పిందామె.

''మన హోదాకి తగిన వాడేనా? మన లెవెల్‌కి అందే వాడేనా? కట్నం ఎక్కువ ఇవ్వడం మన ప్రెస్టీజ్‌కి చిహ్నం... లవ్ మేరేజీల్లో...' అంటున్నాడు ఆయన. కొన్ని సంవత్సరాల క్రితం తన కళ్ళ ముందు జరిగిన ప్రేమ వివాహాలేవో అవి మెరిసి తెలిసిన ఆదర్శాలుగా అవి గాడి తప్పిన విధం అవి ఫెయిలయిన వైనం మొదలైనవి గుర్తొచ్చి...

● ● ●

'ఆదర్శాలా నాన్నగారూ! అంటే మీ ఉద్దేశం— ?'' సూటిగానే అడిగేశాడు బాబూరావు ధైర్యాన్ని కూడదీసుకుని—సూటిగానే ధైర్యంగానే.

'అదేనోయ్. ప్రేమ వివాహం దానికి కట్నం కానుకలవీ వద్దనో లేకనో అంటావా?'

'అంటే మీ ఉద్దేశ్యం నాన్నగారూ?' అడిగాడు బాబూరావు.

'ఉద్దేశ్యం ఏంటోయ్. నా భాష, నా ప్రశ్నలూ ఎప్పుడూ స్పష్టంగానే ఉంటాయ్' అనవలేను గాని అలాంటి పని చేశాడు బాబూరావు బాబు.

'నా నడవడిక కూడా వీలయినంత స్పష్టంగానే ఉంటుంది.' అనేశాడు బాబూరావు.


'అంటే నీ ఉద్దేశ్యం? ' ఈసారి బాబూరావు బాబు వేసిన ప్రశ్న.

అలా రెండు నిముషాలు అదే ప్రశ్నని ఇద్దరూ వంతుల వారీగా వేసుకున్నాక బాబూరావు అన్నాడు:

''నాన్నగారూ! మనకి కట్నం డబ్బు వెనెసిటీ కాదు. కాని కట్నం అవసరం. ఐ నో నాకు తెలుసు. కట్నం అవసరం. అవతలివాణ్ణి పీడించినప్పుడే వరకట్నం దురాచారం అవుతుంది. మనం పీడించం మన లెవెల్ వాళ్ళని మన ఆదర్శాలే గల వాళ్ళని చూసుకుంటే. చేసుకుంటే ఆ కష్టం ఉండదు. నేను రాధారాణిని ఇష్టపడుతున్నాను అన్నాను గానీ, కట్నం వద్దంటాను అన్లేదు గదండీ?' అన్నాడు.

అలా అనేశాక ఆశ్చర్యపడ్డాడు. అన్ని మాటలు మాట్లాడింది తనేనా? అని.

బాబూరావు వాళ్ళ బాబు ఆశ్చర్య పడ్డాడు ఒక క్షణం 'వీడే!' అని.



మరుక్షణం 'వూ వా కొడుకు' అనుకున్నాడు. ఆనందించాడు. బాబూరావు కూడా వక్రగీతల్లోని అందాన్ని గుర్తిస్తున్నాడని.

బాబూరావు కూడా ఆనందపడ్డాడు.

వీలయినంత సూటిగా పోవాలి. తిన్నగా ఉండాలి. నిజంగా తన అభిప్రాయం తను సూటిగానే తిన్నగానే చెప్పేశాడు మరి.

మనిషికి ఆ మాత్రం స్ట్రెయిట్ ఫార్వర్డ్‌నెస్ లేకపోతే ఎలా? అని.

కాని అదే విధమైన ఋజు మార్గంలో తను రాధ రాణితో ఈ విషయం కదపగలదా?

ఎలా చెప్పడం?

తన అభిప్రాయాలు తనవే సరే. ఆమె అభిప్రాయాలు కూడా ఆమెవే.

ప్రేమంటే ఇద్దరికీ ఒకే అభిప్రాయం ఉండడమా? లేక ఒకరి అభిప్రాయాలకి ఒకరు సర్దుకుపోవడమా?

ఇద్దరికీ ఒకే అభిప్రాయం ఉండటమే ప్రేమ నిష్పందేహంగా.

తనకి తెలుసు తమ ఇద్దరిదీ ఒకే అభిప్రాయం.

అయినా ఈ విషయం ఎలా చెప్పడం—?

అసలు ఎలా కదపడం?

పెరిగిన తమ పరిచయానికి పరిణామం ఏమిటి?

పరిణామం పరిణయం కావాలంటే?

మరో సిగరెట్ వెలిగించాడు.

ఉండుండి సిగరెట్ పీలుస్తున్నాడు.

ఉండుండి గాలి వీస్తోంది.

*　　*　　*

'డాడీ' అంది రాధారాణి మరోసారి.

'ఏరా' అన్నాడు వాళ్ళ డాడీ మరోసారి.

'నీకెందుకా సందేహం?'

'ఏ సందేహం?' అన్నాడు డాడీ.

'అదే ప్రేమ వివాహంలో కట్నం వివాదం'

'లవ్ మేరేజిలో కట్నంకానుకలూ వద్దంటారు గదా ఆదర్శయువకులు. కాని మనం అన్నీ ఉన్నా ఆ గోవిందరావుని మనకంటే తక్కువ అంతస్తువాడనీ. మన మిచ్చే కట్నానికి తూగలేడనీ కదా వద్దని...''

రాధారాణి అవునని గాని, కాదని గాని అన లేదు.

'కాని డాడీ' అంది.

'ఐ నో ఐ నో డాడీ ది ఇంపార్టెన్స్ ఆఫ్ డౌరీ' అంది.

'కట్నం ఇవ్వడం నిజంగా అవసరం' అంది.

''మనం ఇచ్చే కట్నం మనస్టేటస్‌కి సింబల్. మనం ఇచ్చే కట్నాన్ని వద్దనేవాడు మన స్టేటస్‌నీ, మననీ వద్దన్నట్టే, అలాటి వాడు మనకు వద్దు'' అంది రాధారాణి.

'జీవితాన్ని సుఖప్రదం చేసుకోడానికే ప్రేమ గాని, దుఃఖ భూయిష్టం చేసుకోడానికి కాదు గదా' అనుకుంది.

ఆ మాటలు అనుకోలేదు.

## ఉదయం కుందేలు

ఉదయం కుందేలు
ఆనందంగా గెంతుతూ
ఆహ్లాదంగా వస్తుంది
రజత నక్షత్రాలన్నీ నిశ్శబ్దంగా
విడిపోయి
పగటి వెలుతురులో లీనమవుతాయి
మెల్లగా పై పైకి లేచే సూర్యుడు
తన తీక్ష్ణ బాహువులతో
భూకాంతను పట్టి నలిపివేస్తాడు
సాయంత్రం దాకా!

శశికాంత్ శాతకర్ణి

ఆ భావాన్ని అనుకుంది.

వాళ్ళ డాడీ, 'ఐయామ్ ప్రౌడాఫ్ యూ రా—నీ గురించి నాకే భయంలేదురా' అన్నాడు.

తన కళ్ళ ఎదురుగా ముద్దులు కురుస్తూ తిరిగే రాధారాణిలో ఇంత దూరాలోచన ఉందా?

ఆశ్చర్యపోయాడు ఒక క్షణం.

'తన డాటరు మరి' అనుకుంటూ పుట్టు పిల్ల డంలో పడిపోయాడు డాడీ.

నిజమే తను చెప్పింది...

కాని.. అవి ఆలోచనలో పడింది రాధా రాణి.

బాబూరావుతో ఎలా చెప్పడం?

బాబూరావు ఉన్నవాడే అన్నీ ఉన్నవాడే.

అయినా కొందరు— కొందరేమిటి?— అంద ర్బాయిలూ అవేశపరులే.

వాళ్ళ నిర్ణయాలు తక్షణ నిర్ణయాలు.

క్విక్ డెసిషన్సు.

డెసిషన్ సంగతెలా ఉన్నా ముందు ఈ విషయాన్ని కదపడం ఎలా?

సన్నజాజి పూలమాల డ్రెస్సింగ్ టేబుల్ మీదది తీసి చేత్తో పట్టుకుని ఉంది అద్దంలో ఆమె ప్రతిబింబం.

ఆలోచనల్లో ఆవేశనే అయింది.

పువ్వుల్ని తల్లో పెట్టుకోలేదు.

టేబుల్ మీద ఉంచలేదు.

తను బాబూరావుని వదలలేదు.

తన జీవిత విధానాన్నీ, విలాసాన్నీ కూడా వదల లేదు.



వదుల వలసిన అవసరం లేదు.

అవును ఎందుకు వదలాలి?

రెండూ కావాలి.

తను ఇందాక అనుకున్నట్లు 'జీవితాన్ని సుఖప్రదం చేసుకోవడానికే ప్రేమగాని. . .దుఃఖ భూయిష్టం చేసుకోవడానికి కాదుగదా' అనుకుంది రాధారాణి.

*　　*　　*

వాచీనడుస్తోంది.

సమయం గడుస్తోంది.

పన్లు జరుగుతాయి.

ఏదో అచ్చాఫీసు వాళ్ళ పెళ్ళి కార్డులు అచ్చు వేస్తోంది.

ఎందరో కొందరు మనుషులు వాట్ని పంచుతారు.

తాహతు ఉన్నవాళ్ళు వాట్నే అందుకుంటారు.

విందుకు హాజరవుతారు.

వధూవరుల్ని ఆశీర్వదిస్తారు.

అక్షింతలు చల్లుతారు.

ఇలా జరుగుతుంది. అలా జరుగుతుంది ఏమిటి జరిగింది?

అవును, వాళ్ళ వివాహం జరిగింది—పెద్దల ఆశీర్వచనంలో. . . పిన్నల, పెద్దల ఆధ్వర్యంలో. . . మిత్రుల సహకారంతో. . .మైకులమ మకారంలో జరిగింది వాళ్ళ వివాహం.

అయితే వాళ్ళ ఆ సమస్య?

ఒకరికి ఒకరు చెప్పడం ఎలా?

ఆ ఏముంది వూహల్లో వూహించేంత సమస్య కాదు.

బాబూరావు ఒక సిగరెట్ వెలిగించి ఉంటాడు.

ఒక పఫ్ లాగి. . .'చూడు రాధా. . .' అని విషయాన్ని విదిలిస్తాడు సిగరెట్ మసిని విదిలించినంత సులభంగా.

రాధారాణి జూకాలు పెట్టుకున్నవి తీస్తూనో, తీసి ఉన్నవి పెట్టుకుంటూనో. . .మొదలు పెడుతుంది. 'సిల్లీ' అన్నంత సులభంగా.

ఒక రెండు వాక్యాల్లో టూకీగా ముగిస్తారు.

దానికి ముఖ్య కారణాలు మరేం కావు.

వాళ్ళకి అన్ని విషయాలూ క్షుణ్ణంగా తెలుసు.

రాధారాణికి తను తొడుక్కున్న బెల్‌బాటం గానీ, పెట్టుకున్న రింగులు కానీ, జూకాలుగాని, తనుగానీ. . . తన తండ్రి డబ్బు తీసేస్తే గిల్టు నగల్లా వెలవెలబోతాయని తెలుసు.

బాబూరావుకి సిగరెట్ లేకపోతే ఎలా ఉంటుందో తెలీదు గాని సిగరెట్ వెలుగులా వెలగాలంటే పాలిష్ షూలా మెరవాలంటేమనీ, మనీ అవసరమని తెలుసు.

రాధారాణియే కాదు. బాబూరావే కాదు.

ఈ రోజు అందరు యువతులకీ, యువకులకీ జీవితానికి అవసరమైనవి తెలుసు.

అందుచేత వాళ్ళు వాళ్ళు కొన్ని వద్దనరు. కొన్ని వద్దంటారు.

అందుచేతే కట్నం వద్దా, కావాలా అన్నవి ఇవాల్టి ప్రశ్నలు కావు.

మరి ఏమిటి? ★